# 30 పడకల ఆస్పత్రి కలేనా..

- అప్‌గ్రేడ్‌కు నోచుకోని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- మెరుగైన వైద్యానికి దూరప్రాంతాలకు వెళ్తున్న ప్రజలు

**మోత్కూరు:** మోత్కూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) 30 పడకల ఆస్పత్రిగా మారుస్తామన్న నేతల హామీ అమలుకు నోచుకోవడం లేదు. 1998లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు మోత్కూరు పీహెచ్‌సీని సందర్శించి, ఆస్పత్రి శిథిలావస్థలో ఉండటంతో మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేశారు. దీంతోపాటు 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అప్పటి నుంచి 30 పడకల ఆస్పత్రి స్థాయి పెంపు ఈ ప్రాంత ప్రజల కలగానే మిగిలిపోతుంది.



**రోజుకు 100 మంది వరకు అవుట్ పేషెంట్ల రాక..**

మండల కేంద్రాల్లోని పీహెచ్‌సీలను 30 పడకల స్థాయికి అభివృద్ధి చేస్తామని తెలంగాణ ప్రభుత్వం అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి ప్రకటించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మెరుగైన వైద్యానికి హైదరాబాద్ వంటి పట్టణాలకు వ్యయ ప్రయాసలతో వెళ్లాల్సిందే. మోత్కూరు మండల కేంద్రానికి చుట్టూ 50కిలోమీటర్ల పరిధిలో ఎక్కడా పెద్ద ఆస్పత్రులు లేవు. ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాలతో పాటు నార్కట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలకు విద్య, వ్యాపార, వాణిజ్య అవసరాలకు కేంద్రంగా మోత్కూరు మండలం పని చేస్తుంది. ఈ మండలాల పరిధిలో సుమారు రూ.1.50 లక్షల జనాభా ఉంటుంది. ఈ ఆస్పత్రికి రోజూ సుమారు 100 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తుంటారు. మోత్కూరులో 30 పడకల ఆస్పత్రిని చేయాలని గతంలో ప్రజాప్రతినిధులు, ఈ ప్రాంత నాయకులు, అధికారులకు మొర పెట్టుకున్నా ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదు. మోత్కూరు పీహెచ్‌సీ ఆరు పడకల స్థాయిని అప్‌గ్రేడ్ ఆసుపత్రిగా చేయిస్తానని రెండు పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఇతర ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హామీ ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**30 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేయాలి**



మోత్కూరు పీహెచ్‌సీని 30 పడకల సామర్థ్యం గల ఆస్పత్రిగా మార్చాలి. అప్పుడే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. పాలకులు అందుకు చొరవ చూపాలి.

– అవిశెట్టి అవిలుమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**హామీని నిలబెట్టుకోవాలి**



మోత్కూరు పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేస్తానన్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ హామీని నిలబెట్టుకోవాలి. 30 పడకల స్థాయి ఆస్పత్రిగా మార్చాలి. ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఉన్నత అధికారులు కృషి చేయాలి.

– గుండు వెంకటనర్సు, సీపీఎం మండల కార్యదర్శి

**ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు**

మోత్కూరు పీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌కు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. నివేదికలు తయారు చేయలేదు. యూసీహెచ్‌సీగా ఏర్పాటు విషయం నా దృష్టికి రాలేదు. ఆ ప్రాంత ప్రజల నుండి వినతిపత్రాలు అందిస్తే పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

– మల్లిఖార్జున్‌రావు, డీఎంహెచ్‌ఓ

## మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి



మాట్లాడుతున్న మందుల సామేల్

**మోత్కూరు:** మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. బుధవారం మోత్కూరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోత్కూరులో సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ మార్కెట్, రవాణా సదుపాయాలు ఉన్నాయన్నారు. డివిజన్ ఏర్పాటుపై అన్ని రాజకీయ పక్షాలు, కుల సంఘాలు, ఉద్యోగులు, యువత, మేధావులతో మోత్కూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఆయన వెంట నాయకులు కూరాకుల యాదగిరి, కూరెళ్ల ఉప్పలయ్య ఉన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

**బీబీనగర్:** మండలంలోని జైనపల్లి గ్రామం నుంచి కొండమడుగు గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమల్లేశం, మాజీ సర్పంచ్ అంజయ్యగౌడ్, ఉప సర్పంచ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీతో పాటు మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. నిరుద్యోగులను గుర్తించి యాదాద్రి ఆలయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. యాదగిరిగుట్ట నుంచి పెద్దకందుకూర్ గేట్ వరకు ధ్వంసమైన రోడ్డును బాగు చేయాలని, అదేవిధంగా యాదగిరిగుట్ట నుంచి రాజాపేట రోడ్డును బాగు చేసి బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. రాళ్లజనగాం – దాతారుపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పెద్ద కందుకూర్ సర్పంచ్ బీమగాని రాములుగౌడ్, కాల్లే స్వామి, ఎస్.కే.లతీఫ్, వంటేరు పెంటారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నర్సింహులు, మల్లయ్య తదితరులున్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట:** రామన్నపేట ప్రభుత్వాపత్రి నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ 5.75కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం రామన్నపేటలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం మాట్లాడుతూ రామన్నపేటలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.2.50కోట్లు, చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణకు రూ 8.50కోట్లు, చెన్నకేశవ ఆలయ నిర్మాణానికి రూ 2.50కోట్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ 1.30కోట్లు మంజూరు చేయించి, పనులు చేపట్టారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, నీల దయాకర్, కమ్మంపాటి శ్రీనివాస్, మాధవరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.



రామన్నపేటలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**గొంగిడి సునీత చిత్రపటానికి పాలాభిషేకం**

**గుండాల:** మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ గ్రామ నాయకులు బుధవారం స్థానికంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, సర్పంచ్ భిక్షమయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాదలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకటేష్, రైతు కోఆర్డినేటర్ మత్స్యగిరి, ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ల గ్రంథాలయానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

**రామన్నపేట:** దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య వెల్లంకి గ్రామంలో నిర్వహిస్తున్న ఆచార్య కూరెళ్ల గ్రంథాలయం జిల్లాకు తలమానికంగా నిలుస్తోందని భువనగిరి రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ శెట్టి బాలయ్య, క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. క్లబ్ మాజీ గవర్నర్ తిరునగరి రంగయ్య ఆర్థిక సౌజన్యంతో గ్రంథాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళాన్ని బుధవారం స్థానికంగా అందజేశారు. అనంతరం కూరెళ్లను ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు వేదికగా నిలుస్తున్న గ్రంథాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేబినేట్ సభ్యులు డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, బండారు శ్రీనివాసరావు, పలుగుల నాగేశ్వర్‌రావు, నేమూరి అశోక్‌కుమార్‌గౌడ్, బోగ హరికృష్ణ, ఇటుకాల దేవేంద్రచారి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణగౌడ్, మదూరి చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు:** మోత్కూరు మండలం సదర్శాపురం వద్ద బిక్కేరు వాగుపై నాసిరకంగా చెక్ డ్యాం నిర్మించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సదర్శాపురం గ్రామం వద్ద గల బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యాంను వారు పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించడంతో పగుళ్లు పట్టి, రక్షణ గోడలు కొట్టుకుపోయాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, సత్యనారాయణ, ఎండీ ఖలీల్, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, నిఖిల్, సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.



చెక్ డ్యాం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

## దాడి కేసులో రూ.5వేల జరిమానా

**అడ్డగూడూరు:** ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న కేసులో ఇరువురికి కోర్టు రూ.5వేల చొప్పున జరిమానా విధించింది. అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన పల్రెపాటి రాములు, పల్రెపాటి చిన్న నరసింహులు 2012లో తమ వ్యవసాయ భూమి విషయంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ కేసుపై బుధవారం రామన్నపేట క్రిమినల్ కోర్టులో విచారణ చేయగా.. ఇరువురిని నిందితులుగా గుర్తిస్తూ జడ్జి వీరికి ఒకొక్కరికి రూ.5 వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలి

**భువనగిరిటౌన్:** భువనగిరిలో ఉన్న టీటీడీ కల్యాణ మండపాన్ని టౌన్ హాల్ చేసేందుకు తీసుకువచ్చిన కౌన్సిల్ ఏజెండా అంశాలను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ కల్యాణ మండపం అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**తుర్కపల్లి:** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లెపాటి కిరణ్‌కుమార్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, కర్రె రాజుకుమార్‌గౌడ్ బుధవారం పరామర్శించి, రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

**బాధిత కుటుంబానికి ఆర్థికసాయం**

**వలిగొండ:** మండలంలోని సంగం గ్రామానికి చెందిన దుబ్బ మల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందింది. వలిగొండ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనరసింహ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట కీసరి రాంరెడ్డి, తాడూరి యాదగిరి, ఉండాడి సత్యనారాయణ ,నకిరేకంటి బాలయ్య, కొమిరే వెంకటేష్, గంగాపురం వెంకటేష్, దుబ్బ రవి తదితరులున్నారు

**దుప్పల్లిలో..**

**వలిగొండ:** మండలంలోని దుప్పల్లిలో పలుసం ముత్తయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ బుధవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వాకిటి పద్మ అనంతరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, పబ్బు శ్రీనివాస్, గుండు దానయ్య తదితరులున్నారు.

## డెస్క్ బెంచీల బహూకరణ



డెస్క్ బెంచీలు అందజేస్తున్న నాయకులు

**భూదాన్‌పోచంపల్లి:** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలకు కంచనపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ×నల్లగొండ.ఆర్గనైజేషన్‌౹ ఎన్ఆర్ఐ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో రూ.52 వేల విలువైన డెస్క్ బెంచీలను సంస్థ ప్రతినిధులు శాంతి పుట్టా, సురేష్‌గుప్తా, స్థానిక కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ బుధవారం అందజేశారు. అదేవిధంగా ముక్తాపూర్‌కు చెందిన బండారు ప్రకాశ్‌రెడ్డి రూ.25వేల వ్యయంతో పాఠశాలలో అమర్చిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బండారు ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, బాలచంద్రం గౌడ్, ఇట్టమోని నరేందర్, ఎస్ఎంసీ చైర్మన్ కుక్కలి మహేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సంధ్యారాణి, ఉపాధ్యాయులు కె. రవికాంత్, సంగీత, లక్ష్మి, ఉషారాణి, కస్తూరి, సంధ్య పాల్గొన్నారు.

## స్టీల్ గ్లాసుల పంపిణీ

**ఆలేరు రూరల్:** పట్టణ కేంద్రంలోని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆలేటి అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత జన్మదినం సందర్భంగా రూ.20 వేలు విలువచేసే గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పుట్టమల్లేశం, పూల శ్రవణ్, పంతం కృష్ణ, మోరిగాడి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గొంగిడి సునీత జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్టలో గొంగిడి సునీతకు కేక్ తినిపిస్తున్న ఆమె భర్త మహేందర్‌రెడ్డి



సునీతకు యాదాద్రీశుడి పట్టు శాలువాను కప్పుతున్న సీఎం కేసీఆర్

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైకుంఠద్వారం వద్ద విప్ గొంగిడి సునీత కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. అంతకుముందు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా, జెడ్పీటీసీ అనురాధ, వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌ను కలిసిన ప్రభుత్వ విప్**

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత తన జన్మదినం సందర్భంగా బుధవారం సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. సాయంత్రం ప్రగతి భవన్‌కు వెళ్లిన ఆమెకు సీఎం కేసీఆర్ స్వయంగా యాదాద్రీశుడి పట్టు శాలువాను కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చేనేత కళాకారులకు సన్మానం

**భూదాన్‌పోచంపల్లి:** పట్టణ కేంద్రానికి చెందిన చేనేత ఇన్నోవేటర్ సాయిని భరత్, సాయిని భాస్కర్‌ను బుధవారం భూదాన్‌పోచంపల్లిలో కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు, రాష్ట్ర యువజన ఉత్తమ అవార్డు గ్రహీత, పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని, చేనేతలో నూతన ఆవిష్కరణలు చేస్తూ పోచంపల్లి ఇక్కత్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్న భరత్, భాస్కర్‌లను అభినందించారు. సాయిని భరత్ నెలకొల్పిన కళాపునర్వి హ్యాండ్లూమ్ యూనిట్ ద్వారా 80 మందికి ఉపాధి కల్పించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు మాజీ అధ్యక్షుడు సీత దామోదర్, సీఈఓ సీత శ్రీనివాస్, క్లబ్ ప్రతినిధులు ఏలే ఉమాశంకర్, మంగళపల్లి రాజారమేశ్, కటకం శ్రవణ్, వలందాసు మహేశ్, అశోక్, శ్యాం, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



భరత్, భాస్కర్‌ను సన్మానిస్తున్న కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం

## క్రీడలను ప్రోత్సహించేందుకే కిట్ల పంపిణీ




క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

**చౌటుప్పల్:** గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకే క్రీడాకిట్లు పంపిణీ చేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో యువత, పాఠశాలల విద్యార్థులకు బుధవారం క్రీడాకిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, సర్పంచ్‌లు రిక్కల ఇందిరా, సత్తిరెడ్డి, ఎలువర్తి యాదగిరి, చక్రం జంగయ్య, గుర్రం కొండల్, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, నాయకులు అభినందన్‌రెడ్డి, కొండ యాదగిరి, సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎండీ ఇబ్రహీం, రిక్కల బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి

**భువనగిరిటౌన్:** భువనగిరి పట్టణంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాయ దశరథ, నర్సింగ్‌రావు ఉన్నారు.

**చౌటుప్పల్:** పట్టణ కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భువనగిరిలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నారాయణరెడ్డి

**సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురంలో బుధవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శివాజీ, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, కొన్‌రెడ్డి నర్సింహ, వెంకటేశం, బూస శ్రీనివాస్, వెంకటేశం, జంగయ్య తదితరులున్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

**బీబీనగర్:** మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991–92వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పూర్వ విద్యార్థిని గొట్టిముక్కల మంజులకు తోటి విద్యార్థులు రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకటేష్, ఆనంద్, రవీందర్, ధర్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

## సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరిటౌన్:** ముస్లిం మైనార్టీల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు, కర్నాటక రాష్ట్రం హంగల్ ఎమ్మెల్యే శ్రీనివాస్ మానేకు మైనార్టీ సెల్ నాయకులు బుధవారం స్థానికంగా వినతిపత్రం అందజేశారు. వారిలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి రఫియొద్దీన్‌ఫూరీ, జిల్లా చైర్మన్ షేక్ మజహర్‌పాషా, రేవంత్‌రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు మహ్మద్ నజీర్, నాయకులు షరీఫ్, సయ్యద్ సల్మాన్ ఉన్నారు.

## క్లుప్తంగా

### కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ ఉండాలి



మాట్లాడుతున్న రాజారెడ్డి

**గుండాల:** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు లేబర్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహించిన ఏఐటీయూసీ మండల కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు హరిశ్చంద్ర, రాజయ్య, సీహెచ్ వెంకటేష్, నర్సయ్య, సీమోన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీను, రామచంద్రయ్య, కొమురయ్య, స్వామి, జోసఫ్, కృష్ణహరి పాల్గొన్నారు.

### 'ప్రజా సమస్యలు విస్మరించిన ప్రభుత్వం'



గ్రామస్తులతో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

**రాజాపేట:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించాయని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆరోపించారు. బుధవారం రాత్రి రాజాపేట మండలంలోని పుట్టగూడెం గ్రామంలో ఆయన పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, రాంజీ నాయక్ చౌహాన్, విట్టల్ నాయక్, రవీంద్ర నాయక్, నరేష్, బాలరాజు గౌడ్, యాదేశ్ ఉన్నారు.

### ప్రభుత్వ భూమిని కాపాడాలి

**చౌటుప్పల్:** మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 43లో ఎకరం ప్రభుత్వ భూమిని కాపాడాలని బుధవారం గ్రామస్తులు ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎర్ర నర్సింహ, పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, ఎర్ర గణేష్, అంజమ్మ, స్రవంతి, ముత్తమ్మ, లింగమ్మ, దుర్గమ్మ, శ్రీను, గాలమ్మ తదితరులున్నారు.

### ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

**రామన్నపేట:** కక్కిరేణిని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య కోరారు. బుధవారం రామన్నపేట మండలంలోని తన స్వగ్రామమైన కక్కిరేణి పాఠశాల విద్యార్థులకు చేతిసంచులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రద్యుమ్నాచారి, కనకసేన, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఆర్గనైజర్ వేముల సైదులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

### దశలవారీగా సమస్యల పరిష్కారం

**చౌటుప్పల్:** వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చౌటుప్పల్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. వార్డు పరిధిలోని మార్కండేయనగర్ కాలనీలో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయన వెంట గోశిక పరమేష్, గోశిక గణేష్ ఉన్నారు.

### 'అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు'

**మోత్కూరు:** అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోందని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడారు. పోటీ చేసే సొంత పార్టీ అభ్యర్థుల నుంచే దరఖాస్తుల పేరిట రూ.25వేల నుంచి రూ.50 వేలు వసూలు చేయడం సిగ్గు చేటన్నారు. ఓటుకు నోటు విషయంలో జైలు పాలైన వారికి అధికారం అప్పజెప్పితే రాష్ట్రం అంధకారమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరని, బీఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడోసారి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### విద్యుదాఘాతంతో గేదె మృతి

**భువనగిరి:** మండలంలోని తుక్కాపురం గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు రాసాల వెంకటేష్ తన గేదెలను గ్రామ సమీపంలో మేపుతుండగా ఓ గేదెకు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. సుమారు రూ. 80 వేల నష్టం వాటిల్లినట్లు తెలిపాడు.

**గుండాలలో..**

**గుండాల:** మండలంలోని రామారం గ్రామంలో బుధవారం విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు బైలిక ప్రభాకర్ తన వ్యవసాయ బావి వద్ద ఉదయం గేదెలను మేపుతుండగా ఓ గేదె కాలికి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.

## సంక్షిప్త సమాచారం

**→ నూతన కమిటీ ఎన్నిక**

16 సీపీఎల్ 03 : దేప శ్యాంసుందర్

**చౌటుప్పల్:** మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో బుధవారం నేతాజీ యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేప శ్యాంసుందర్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా రాచర్ల ఈశ్వర్, ప్రధానకార్యదర్శిగా ముదిగొండ మహేష్, సభ్యులుగా ఎండబెట్ల మహేష్, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, దొడి రాజేష్, ఎల్లంకి దిలీప్, కలగోని వెంకటేష్, ఈడ్డుల చిన్న నరేష్, బాతరాజు శివకృష్ణ, ఎన్నికయ్యారు. సమావేశంలో మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, మాజీ అధ్యక్షులు మునుకుంట్ల నర్సింహగౌడ్, బుర్ర ముత్యాలు, బొంతల రఘుపతి, మురళి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**→ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ కమిటీ ఎన్నిక**

**భూదాన్‌పోచంపల్లి:** పట్టణ కేంద్రంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పోతగల్ల దానయ్య అధ్యక్షతన బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా చెరుకు నరేశ్, గౌరవ అధ్యక్షుడిగా పోతగల్ల బాలరాజు, ఉపాధ్యక్షుడిగా కొమ్ము శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా పోతగల్ల శేఖర్, సహాయకార్యదర్శిగా పోతగల్ల శివకుమార్, కోశాధికారిగా ముత్యపురం నవీన్, గౌరవ సలహాదారులుగా పోతగల్ల దానయ్య, జోగు బాలేందర్‌ను ఎన్నుకున్నారు.

**→ దళిత యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక**

**మోత్కూరు:** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ దళిత యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈమేరకు అధ్యక్షుడిగా జంగ సురేష్, ఉపాధ్యక్షుడిగా గడ్డం స్వామి, ప్రధాన కార్యదర్శిగా దాసరి మత్స్యగిరి, కోశాధికారి జిట్ట సాయికుమార్, ప్రచార కార్యదర్శిగా బచ్చలకూరి సాగర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, దళిత నాయకులు కందుకూరి మురళి, గడ్డం లక్ష్మయ్య, కందుకూరి లక్ష్మయ్య, జిట్ట సోమయ్య, చిప్పలపల్లి రమేష్, జంగ సైదులు, గడ్డం సోమనర్సయ్య, చేడె మధు, దాసరి శ్రీను, దాసరి నరేష్, దాసరి కనకయ్య, జిట్ట యాదగిరి పాల్గొన్నారు.

**→ ఆయుర్వేద శిబిరాలు వినియోగించుకోవాలి**

**ఆత్మకూరు(ఎం):** ఆయుర్వేద వైద్య శిబిరాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సామ వరలక్ష్మీశ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ 72 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందించారు.

**→ పారిశుద్ధ్య కార్మికురాలికి గాయాలు**

**భువనగిరిటౌన్:** భువనగిరి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలు మొగిపాక హంస బుధవారం పారిశుద్ధ్య పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కింద పడి గాయాలపాలైంది. ఉదయం పట్టణంలోని గంజ్ ఏరియాలో పనులు చేస్తుండగా.. పారిశుద్ధ్య వాహనం నుంచి జారి కింద పడింది. దీంతో ఆమె కాలుకు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఆమెను మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ఆమెను పరామర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంగరెక్కల స్వామి ఉన్నారు.

**→ పశువైద్య శిబిరం**

**గుండాల:** మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు, ముద్ద చర్మ వ్యాధి నివారణకు టీకా, నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, డాక్టర్ ప్రత్యూష పాల్గొన్నారు.